# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 81 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 20-6 -2025 | వెల : .రూ. 5.000



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# వేగంగా రైతు భరోసా నిధుల బదిలీ

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు

హైదరాబాద్ -జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల

-మిగతా 2 లో



## ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

విదేశీ బాషలను దూరం పెట్టే రోజులు వస్తాయి
పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య

న్యూఢిల్లీ,
మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో

-మిగతా 2 లో



## 'బ్యాగుల' మీద ఉన్న నాలెడ్జ్.. 'బేసిన్ల' మీద లేదు..

- బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా
- దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా
- బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా
- సీఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్ --జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును

-మిగతా 2 లో



## మెట్రో రెండోదశ కు

# అనుమతించండి

- 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డీపీఆర్ అందించాం
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వినతి
- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోను చర్చలు




న్యూఢిల్లీ-జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ

-మిగతా 2 లో



## భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది నేను కాదు..

- ఆ రెండు దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయి
- మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

వాషింగ్టన్,
భారత్ -పాక్ మధ్య ఉద్రిక్తతలను తానే ఆపానని, రెండు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం తన ఘనతే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్న విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటనపై భారత్‌లో పెద్ద ఎత్తున దుమారం రేగింది. దీంతో రంగంలోకి దిగిన ప్రధాని మోదీ.. స్వయంగా ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడారు. మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. ఇందులో అమెరికా ప్రమేయం లేదని ట్రంప్‌కు తేల్చి చెప్పారు.ఈ క్రమంలో ట్రంప్ ఈ వ్యవహారంపై తాజాగా స్పందించారు. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల పరిష్కారంలో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు.


-మిగతా 2 లో

## కేబినెట్ నిర్ణయించకుండా

# పనులు చేపడతారా

### సీఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా

- కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది
- ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు
- అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య



హైదరాబాద్ -జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తుననామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు.

-మిగతా 2 లో



## సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఏసీబీ

- కుదరదంటున్న మాజీమంత్రి కేటీఆర్
- సెల్‌ఫోన్ వ్యవహారంపై పట్టుదలగా ఏసీబీ

హైదరాబాద్, -జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఫార్ములా ఈ కార్ రేస్ కేసు ఇప్పుడు సెల్ ఫోన్ చుట్టూనే తిరుగుతుంది.. కేటీఆర్ సెల్‌ఫోనే ఏసీబీ అధికారులకు కీలకంగా మారింది.. సెల్‌ఫోను ఇచ్చేది

-మిగతా 2 లో

## న్యాయం జరగకుంటే

# సుప్రీంకు వెళ్తాం

- బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం
- పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు
- కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్, ఉత్తమ్

న్యూఢిల్లీ -జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

-మిగతా 2 లో



# ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు



- మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన
- 21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు

న్యూఢిల్లీ, --జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో ప్రర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో

-మిగతా 2 లో

# 'బ్యాగుల' మీద ఉన్న నాలెడ్జ్.. 'బేసిన్ల' మీద లేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం
చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బొడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ÷శివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పోగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టిండ్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# మెట్రో రెండోదశకు అనుమతించండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలాలతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీలబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

# కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట పిల్లర్లు రిపేర్ చేసి నీళు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంటో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు. ఇక, తెలంగాణ ఉద్యమం నీళు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమిషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.

## న్యాయం జరగకుంటే సుప్రీంకు వెళ్తాం

(మొదటి పేజీ తరువాయి)

గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు



(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచుకోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30గంటలకు యోగా అనంతరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్రమానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

## వేగంగా రైతు భరోసా నిధుల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాల్లో నగదును జమ చేస్తోంది. అయితే, 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా సీఎం రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో 6,405 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. గురువారం సాయంత్రం నాటి వరకు రాష్ట్రంలో ఐదు ఎకరాల్లోపు భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి. ఇక, ఇప్పటి వరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటి వరకు రైతు భరోసా పథకం ద్వారా లబి&ధ పొందారు. వానాకాలం పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది.

## ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది నేను కాదు..

(మొదటి పేజీ తరువాయి)

భారత్-పాక్ చర్చల ద్వారా ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని చెప్పారు. పాకిస్థాన్ సైన్యాధిపతి, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం ఆయనకు ట్రంప్ విందు ఇచ్చారు. అనంతరం ఓవల్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడారు. 'భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల పరిష్కారంలో నా ప్రమేయం లేదు. ఇద్దరు తెలివైన నేతలు యుద్ధాన్ని ముగించాలని నిర్ణయించుకున్నారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారి తీసేవి. ఆ రెండు దేశాలూ అణుశక్తి కలగినవి. అందుకే చర్చల ద్వారా ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయి' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. భారత్-పాక్ మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని ట్రంప్‌తో ప్రధాని తేల్చిచెప్పారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి వెల్లడించారు. దాదాపు 35 నిమిషాల పాటూ ఇద్దరూ ఫోన్‌లో సంభాషించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ట్రంప్‌కు మోదీ వివరించినట్లు తెలిపారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి మిలటరీ స్థాయి చర్చలు జరిగాయన్నారు. ఇతరుల మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదనే విషయాన్ని అమెరికా అధ్యక్షుడికి మోదీ స్పష్టంగా చెప్పినట్లు మిస్రీ వివరించారు

## సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఏసీబీ

(మొదటి పేజీ తరువాయి)


లేదని కేటీఆర్ ఏసీబీకి కరాకండిగా తేల్చి చెప్పారు.. గతంలో వాడిన సెల్ ఫోను ఇప్పుడు తన దగ్గర లేదని, ఇప్పుడు కొత్త ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. ఇందుకు సంబంధించి లిఖిత పుర్వకంగా ఏసీబీ అధికారులకు కేటీఆర్ సమాధానం పంపాడు.. అయితే ఫోన్ ఇవ్వకపోతే తదుపరి చర్యలకు తాము సిద్ధమని ఏసీబీ అధికారులు అంటున్నారు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారనీ ఏసీబీ మాత్రం చెప్పడం లేదు. మరోవైపు వ్యక్తిగత గోప్యత భంగం కలిగించే విధంగా ఫోన్ అడగడం చట్ట వ్యతిరేకమని కేటీఆర్ వాదిస్తున్నాడు.. సెల్ ఫోనుకు సంబంధించిన వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, దాని ప్రకారం ఎవరు కూడా వ్యక్తిగత సమాచారం సెల్ఫోన్ లాంటివి అడగవద్దని అంటున్నారు.. అంతే కాదు.. అసలు తన సెల్ ఫోన్ ఏసీబీ వాళ్లకు ఎందుకు అవసరం ఉందో అనే విషయాన్ని చెప్పడం లేదని అంటున్నారు.. దానికి తోడు తన సెల్ ఫోన్‌తో వాళ్లకు ఏమీ పని అని ప్రశ్నిస్తున్నారు.. ఏది ఏమైనా తాను మాత్రం సెల్ఫోన్ ఇచ్చేది లేదని అంటూనే, మరొకవైపు ఈ ఏడాది నుంచి తాను కొత్త సెల్ ఫోన్ వాడుతున్నట్లు తెలిపారు.. 2021-2023 మధ్యకాలంలో కేటీఆర్ వాడిన సెల్ఫోన్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు.. అయితే ఆ కాలంలో వాడిన సెల్ ఫోన్ తన దగ్గర లేదని ఇప్పుడు కొత్త సెల్ ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. సెల్ ఫోన్ ఇవ్వడానికి అసలు కేటీఆర్ ఎందుకు వెనుక ముందు ఆడుతున్నాడో అర్థం కావడం లేదని ఏసీబీ అధికారులు చెప్తున్నారు.. సెల్ఫోన్ ఇస్తే తమకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామని వాళ్లు వాదిస్తున్నారు..ఫార్ములా ఈ కార్ రేస్ సంబంధించిన వ్యవహారాలు అన్నీ కూడా విచారించాలంటే సెల్ ఫోను ఒక సాక్ష్యంగా తమకు ఉపయోగపడుతుందని తప్పనిసరిగా కేటీఆర్ దానిని తెచ్చి ఇవ్వాల్సిందేనని ఎసిబి అధికారులు వాదిస్తున్నారు.. ఈ సెల్ ఫోన్ ద్వారానే ఫార్ములా ఈ కార్ రేస్ అధికారులతో సంప్రదింపులు జరిపారని, అంతే కాకుండా డబ్బులు మొత్తం కూడా ట్రాన్ఫర్ వ్యవహారం సంబంధించిందానే జరిగిందని, హెచ్ఎండిఏ అధికారులు కూడా ఈ సెల్ఫోన్ ద్వారానే ఆదేశాలు ఇచ్చారని, కాబట్టి ఈ సెల్ ఫోన్లో కొంత సమాచారం దొరుకుతుందని కావున సెల్ఫోన్ మాకు ఇవ్వాలని ఏసిబి పట్టు పడుతుంది.. కేటీఆర్ ఇచ్చిన సమాధానంతో ఏసీబీ ఏం చేయాలో ఇప్పుడు లీగల్టీవ్తో సమావేశమైంది ..లీగల్ టీం ఇచ్చే సూచన సలహాలతోటి ఏసీబీ ముందుకు వెళుతుంది..

**2025 జూన్ 20, శుక్రవారం తెలుగు పంచాంగం**




మాసం -పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
ద్వాదశి: జూన్ 19, రాత్రి 3:32 నుండి జూన్ 20, రాత్రి 4:08 వరకు
త్రయోదశి: జూన్ 20, రాత్రి 4:08 నుండి జూన్ 21, రాత్రి 4:52 వరకు
నక్షత్రం
పూర్వాషాఢ: జూన్ 19, సాయంత్రం 7:13 నుండి జూన్ 20, రాత్రి 8:24 వరకు
ఉత్తరాషాఢ: జూన్ 20, రాత్రి 8:24 నుండి జూన్ 22, మధ్యాహ్నం 9:12 వరకు
సూర్యోదయం -సూర్యాస్తమయం
సూర్యోదయం: 5:48 AM
సూర్యాస్తమయం: 6:49 PM
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: రాత్రి 5:55
చంద్రాస్తమయం: రాత్రి 7:29 (సుమారు)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:10 AM - 4:58 AM
అభిజిత్ ముహూర్తం: 11:53 AM - 12:45 PM
అమృతకాలం: సాయంత్రం 7:10 PM - 8:52 PM
అశుభ సమయాలు
రాహుకాలం: 2:00 PM - 3:38 PM
యమగండం: 6:26 AM - 8:04 AM
గులిక కాలం: 9:44 AM - 11:22 AM
దుర్ముహూర్తం: 10:05 AM - 10:57 AM & 3:58 PM - 4:50 PM
వర్జ్యం: సాయంత్రం 7:10 PM - 8:52 PM

# మానేరు రివర్ ఫ్రంట్‌లో అవకతవకలపై విజిలెన్స్ విచారణకు సీపీఐ డిమాండ్


COMMUNIST PARTY OF INDIA
CENTRAL OFFICE
Ajoy Bhavan, 15 Com. Indrajit Gupta Marg, New Delhi - 110 002.
E-mail : cpiofindia@gmail.com, chadavrcpi@gmail.com, Web : www.communistparty.in
Tele : 011-23232801, 23235546 Fax : 23235543 (M): 94909 52301
Chada Venkata Reddy
Ex. MLA
CPI National Executive Member

18/6/2025.

శ్రీయుత ఎనుముల రేవంత్ రెడ్డి గారు,
గౌరవ ముఖ్యమంత్రి,
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,
హైదరాబాద్.
ముఖ్యమంత్రి గారికి నమస్కారం.

విషయం: కరీంనగర్ నగరంలోని మానేరు రివర్ ఫ్రంట్ పనులలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై, సంబంధిత గుత్తేదారుపై మరియు గత పాలకుల పాత్రపై విజిలెన్స్ విచారణ చేపట్టుటగురించి.

కరీంనగర్ నగరంలో మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల పేరుతో గత ప్రభుత్వం రివర్ ఫ్రంట్ నిర్మాణం కోసం రూ. 500 కోట్లు మంజూరు చేసింది. అందులో టూరిం శాఖ రూ. 100 కోట్లు మరియు నీటి పారుదల శాఖ రూ. 100 కోట్లు నిధులు విడుదల చేసింది. గత ప్రభుత్వకాలంలో ఈ రివర్ ఫ్రంట్ నిర్మాణ పనులు చేపట్టబడినవి. తమ పనులను తన అనుచరులకు అప్పగించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా గుత్తేదారు నిర్లక్ష్యం వహించారు. పనులు కూడా పూర్తి కాకుండానే బిల్లులు చెల్లించబడినవి. నిర్మాణంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని తెలుస్తున్నది.

రివర్ ఫ్రంట్ పరిధిలో చెక్ డ్యాములు నిర్మిస్తే వర్షాకాలంలో కురిసిన వర్షాలకు అవి పూర్తిగా కొట్టుకుపోయాయి. చెక్ డ్యాములు కొట్టుకపోయిన తరువాత కూడా రివర్ ఫ్రంట్ నిర్మాణ పనులకు నిధులు విడుదల చేసింది. ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఈ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు.

కావున మానేరు రివర్ ఫ్రంట్ పనులలో జరిగిన అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాల్సిందిగా కోరుతున్నాను.

అభివందనములతో
చాడ వెంకట రెడ్డి, Ex.MLA
సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు

Camp : # 3-6-201, Makdhoom Bhavan, Street No. 15, Himayath Nagar, Hyderabad - 500 029. T.S.
Ph : 040-23224966, 23223338, Fax : 040-23227942

**హైదరాబాద్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల్లో చోటుచేసుకున్న అవినీతి, నాణ్యత లోపాలపై విచారణ చేపట్టాలని కోరుతూ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానేరు రివర్ ఫ్రంట్‌లో నిర్మించిన కేబుల్ బ్రిడ్జ్, చెక్‌డ్యామ్‌లు ప్రారంభమైన కొద్ది కాలంలోనే పగుళ్లు రావడం, రోడ్లు దెబ్బతినడం వంటి ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత పాలకుల హయాంలో జరిగిన ఈ పనుల్లో గుత్తేదారుల పాత్రపై విజిలెన్స్ విచారణ జరిపించాలని, అవసరమైతే న్యాయ విచారణ కూడా చేపట్టాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల భద్రతకు ముప్పుగా మారేలా పనులు జరిగితే, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

# బీజేపీ నూతన కార్యవర్గ సమావేశం

**-నాయకులకు దిశానిర్దేశం చేసిన తల్లోజు ఆచారి**



**మాడుగుల, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల బీజేపీ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం ఆమనగల్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు బీజేపీ సీనియర్ నేత, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారిను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించిన తల్లోజు ఆచారి, మండలంలో బీజేపీని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు కృషి చేయాలని, గ్రామ స్థాయిలో కార్యకర్తలతో సమన్వయం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నల్ల కాసుల పెద్దయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి దండు శ్రీను, కల్వకుర్తి నియోజకవర్గ కో కన్వీనర్ గోరేటి నరసింహ, ఉపాధ్యక్షులు సిరగొని జంగయ్య, కడారి జంగయ్య యాదవ్, ఈర్లపల్లి మధు, ప్రధాన కార్యదర్శులు మెట్టు శ్రీనివాస్, పేర్ల హరీష్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి పి. రఘుపతి గౌడ్, సీనియర్ నాయకుడు రవి నాయక్, కోశాధికారీ ఉడుతల రమేష్, కార్యదర్శులు డి. శ్రీను, కాగల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# చురుగ్గా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ఏర్పాట్లు



**కరీంనగర్, జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ మహాత్మ జ్యోతిరావు పూలే సర్కస్ గ్రౌండ్‌లో వికాస తరంగిణి, ప్రజ్ఞ వికాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో, శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహణకు నిర్ణయించారు. ఈ సందర్భంగా సూర్య నమస్కారాలు, త్రికోణాసనం, తడాసనం, వృక్షాసనం, గోముఖాసనం, ప్లవనాసనం వంటి యోగాసనాలు, బస్రిక, కపాలభాతి, అనులోమ విలోమ, శవాసనం వంటి ప్రాణాయామాలు నిర్వహించనున్నారు. ఆసనాల ప్రాముఖ్యత, ఆరోగ్య పరిరక్షణ, ఆహార నియమాలు, జీవన విలువలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం కూడా జరుగనుంది. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, వికాస తరంగిణి జోనల్ అధ్యక్షులు కె. గౌతమ్ రావు, సెక్రటరీ యాద కిషన్, కోశాధికారి సిరికొండ వెంకటేశం, రవీందర్ రావు, ప్రభాకర్ రావు, కర్ణాకర్ రావు, జగన్నత రావు, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, వంశీధర్ రావు, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్, నగర సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొననున్నారు.

# మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలంకి గంగుల కమలాకర్ ఘన నివాళి



**కరీంనగర్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తండ్రి, మాజీ శాసన సభ్యులు పల్లా సింహాచలం ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో తెలంగాణ మాజీ మంత్రి గంగుల కమలాకర్ విశాఖపట్నంలో పల్లా శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా పరామర్శించి, సింహాచలం చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించి ఘనంగా నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, పల్లా సింహాచలం ప్రజాసేవలో చూపిన నిబద్ధత, ప్రజలతో మమేకమైన తీరు రాజకీయ వర్గాలకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఆయన మృతితో తెలుగు రాజకీయ వేదికపై ఓ అనుభవజ్ఞుడైన నాయకుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. పల్లా శ్రీనివాస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు సింహాచలం ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవానికి హాజరు కానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరు



**కరీంనగర్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విశిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వాకర సోషల్ సభ్యులు, పోలీస్ అకాడమీ ట్రైనింగ్ సభ్యులు, సీనియర్ సిటిజెన్స్, సెటిల్ బ్యాట్స్ మెయింటెనెన్స్ సభ్యులు, యోగా అసోసియేషన్ ప్రతినిధులు తదితరులను కార్యక్రమానికి ఆహ్వానించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు వాసుదేవ రెడ్డి, గుజ్జా శ్రీనివాస్ సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ ఆనంద్, జగాలపెల్లి కుమార్, అడిచర్ల రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముంబైని ముంచెత్తిన భారీ వర్షం

**ముంబయి, జూన్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. భారీ వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఎవరు బయటకు రావడంలేదు. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. బుధవారం సాయంత్రం నుండి ఇప్పటివరకు 200 మి.మీ. వర్షపాతం నమోదైందని వెల్లడించింది. ముంబయి, పరిసర ప్రాంతాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

# ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోండి

**విద్యార్థి సంఘాల వినతి**



**మిర్యాలగూడ, జూన్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మిర్యాలగూడ పట్టణంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) లాల్కోట వీరస్వామిని బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘాల నేతలు కలిగి వినతిపత్రం అందజేశారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండానే ప్రయాణిస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులు విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారుతున్నాయని వారు తెలిపారు. ప్రభుత్వం విధించిన నిబంధనలను పాటించకపోతే, సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు. ప్రత్యేకంగా విద్యార్థుల గుళ్లలాంటి భద్రతను నిర్లక్ష్యం చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఫిట్‌నెస్ లేని బస్సులను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గాదగొని మహేష్ గౌడ్, పగిడి జీడయ్య యాదవ్, తిరమలగిరి అశోక్, ఎస్సీ సంఘం నాయకులు తాళ్లపల్లి సురేష్, పరంగి సురేష్, గంట సుధాకర్, ఎస్టీ సంఘం నాయకులు లావూరి రవీందర్ నాయక్, గుగూలోత్ వంశీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లుతున్న పోలీసులకు ఘన సత్కారం



**ఆమనగల్, జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్ మున్సిపాలిటీ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, బాల్ రెడ్డి బదిలీపై వెళ్లనున్న సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. పోలీస్ స్టేషన్‌కు అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా వారిని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ మల్లేష్, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, ఎర్రవోలు మహేష్, లండన్ మల్లేష్, గోరటి భరత్, నాటు శివ, పల్లె యాదగిరి, బాలు నాయక్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రుల మర్యాదపూర్వక భేటీ



**హైదరాబాద్, జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులు పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా సంక్షేమ రంగాల్లో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించడంతో పాటు, బలహీన వర్గాల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా వారు దృష్టి సారించినట్లు సమాచారం.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బులెరా వాహనం బోల్తా



**కద్తాల్, జూన్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఓ బులెరా వాహనం బోల్తా పడిన ఘటన కద్తాల్ మండలం గోవిందాయపల్లి గేటు వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం..అగపల్లి నుంచి నాగర్ కర్నూల్ కు దాన లోడుతో వెళుతున్న బులెరా వాహనం కద్తాల్ మండలం గోవిందాయపల్లి గేటు వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బులెరా వాహనం డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాలేదు. విద్యుత్ తీగలు నేలపై పడడంతో అక్కడ ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సంఘటన స్థలాన్ని కద్తాల్ పోలీసులు సందర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# సుల్తానాబాద్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**పెద్దపల్లి, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, భావి భారత ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీ 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద గురువారం ఉదయం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికే ఉందని, రాహుల్ గాంధీ దేశ భద్రత, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ వంటి నేతల కాలంలో దేశ భద్రతపై రాజీ పడలేదని, అదే విధంగా రాహుల్ గాంధీ కూడా దేశ ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. పాకిస్తాన్ యుద్ధం సమయంలో ఎన్డీఏ ప్రభుత్వం అవలంబించిన వైఖరి దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా ఆయనలోని నాయకత్వ లక్షణాలు, ప్రజల పట్ల నిబద్ధత స్పష్టమయ్యాయని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ ప్రకటించగా, చివరికి ప్రధాని మోడీ కూడా అదే దిశగా ప్రకటన చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. అయితే కేంద్ర ఉత్తర్వుల్లో కుల గణన ప్రస్తావన లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కుల గణన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, డి. దామోదర్ రావు, కుమార్ కిషోర్, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గాంధీ కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ రచ్చబండ




**కరీంనగర్, జూన్ 19 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు, దేశ అభివృద్ధి, శాసన సాంకేతిక రంగంలో సాధించిన ప్రగతి, ఆపరేషన్ ఇందులో త్రివిధ దళాల ధైర్య సాహసాలు, చివరి వ్యక్తి కూడా సంక్షేమం అభివృద్ధి ఫలాలు మొదలగు విషయాల గురించి స్థానిక 51 వ డివిజన్ లో సిక్కు వాడి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణ , సెంట్రల్ జోన్ కన్వీనర్ తనకు సాయి కృష్ణ , మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బల్వీర్ సింగ్, లడ్డు ముందడా తోపాటు బిజెపి శ్రేణులు మరియు డివిజన్ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానేరు వాగుపై హై లెవెల్ వంతెనకు శంకుస్థాపన





**పెద్దపల్లి, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓదెల మండలంలోని రూపు నారాయణపేట వద్ద మానేరు వాగుపై రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ వంతెనకు బుధవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వంతెన నిర్మాణం ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్షగా నిలిచిందని, ఇది పూర్తయితే 40 గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని, వరంగల్ దూరం సుమారు 20 కిలోమీటర్లు తగ్గుతుందని తెలిపారు. వంతెన నిర్మాణానికి సంబంధించి టెండర్లు పూర్తయ్యాయని, పనులు నిర్దేశిత గడువులోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్డు నుంచి ప్రధాన రహదారి వరకు రూ.7 కోట్లతో కొత్త రహదారి నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. ప్రజల సహకారంతో భూముల స్వాధీనం, రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని కోరారు. ఇకపోతే, మానేరు నదిలో ఇసుక తవ్వకాలను తీవ్రంగా వ్యతిరేకించిన ఎమ్మెల్యే, రూపు నారాయణపేట రీచ్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక తీయవద్దని స్పష్టం చేశారు. గతంలో ఇసుక తవ్విన ప్రాంతాల్లో పొలాలు ఎండిపోయాయని, తమ ప్రాంతంలో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన ఆయన, వానాకాలం బోనస్‌గా పెద్దపల్లి నియోజకవర్గానికి రూ.60 కోట్లు, యాసంగి బోనస్‌గా మరో రూ.31 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. పంట ధనాన్ని 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, ఓదెల మండలంలోని గ్రామాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి (నాభిశిల) ఉత్సవాలు

- హాజరైన బిజెపి రాష్ట్ర ఓబీసీ నాయకులు శ్రీ శ్రీ విశ్వ బ్రాహ్మణ సంగం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి



**పి ఏ పల్లి , జూన్ 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** నల్లగొండ జిల్లా పి ఏ పల్లి మండలం దుగ్యాల గ్రామంలో బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి .వేద పండితుల మంత్రాల నడుమ నాభిశిలకు జలాభిషేకం, పూజలు, హోమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థులు సుంకోజు కనక చారి ఆహ్వానం మేరకు బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకులు, శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి పాల్గొని నాభిశిలకు అభిషేకం , పూజలు నిర్వహించారు .ఈ సంధర్బంగా కుమారస్వామి మాట్లాడుతూ... గ్రామస్థులు అందరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యత తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది అని గ్రామ ప్రజలు అందరు సుఖసంతోషాలతో పిల్లా పాపలతో సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతల ఆశిశులు గ్రామ ప్రజలు అందరిపై న ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బండోజు రవి చారి, ప్రధానకార్యదర్శి బండికట్ల వెంకటా చారి, ఉపాధ్యక్షులు పొలోజు శ్రీమన్నారాయణ చారి తదితరులు పాల్గొన్నారు .

## అర్హులందరూ ఆయుష్మాన్ భారత్ కార్డులు తీసుకోవాలి

- ప్రతి గ్రామంలో నమోదు ప్రక్రియ కొనసాగుతోంది
- బీజేపీ మండల అధ్యక్షుడు జగదీశ్వరాచారి



**తిమ్మాపూర్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పకుండా పొందాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో రామకృష్ణ కాలనీలో ఆయుష్మాన్ భారత్ కార్డుల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. గురువారం జరిగిన కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు కార్డులను పొందారు. ఈ సందర్భంగా జగదీశ్వరాచారి మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది ఫోన్ ద్వారా అర్హులైన వారి వివరాలను నమోదు చేస్తున్నారని, అయితే వ్యక్తిగతంగా వెళ్లి ఆధార్ కార్డుతో నమోదు చేయడం వల్ల ప్రక్రియ వేగవంతమవుతుందని సూచించారు. హెల్త్ అసిస్టెంట్ ఏ. సంపత్ మాట్లాడుతూ, ఆయుష్మాన్ కార్డుల ద్వారా ఆరోగ్య వివరాలు డిజిటలైజ్ కావడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల పరిష్కారానికి మెరుగైన చికిత్స అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్తలు అలువాల స్వరూప, మమత, గ్రామస్తులు సిరికొండ వెంకట్ రావు, అనగోన శ్రీనివాస్, తుర్పాటి అజయ్, రేగూరి సుగుణాకర్, ఇనుకొండ నరేష్, పండుగ శ్రీనివాస్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహేశ్వరం ఏఈ చక్రపాణి

-ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన జర్నలిస్ట్ శ్రీకాంత్
-ఎన్నో రోజుల నుండి పెద్దపులి నాగారం గ్రామంలో.. కరెంటు సమస్య







**మహేశ్వరం,జూన్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... ఏడ వార్డు ఆరోవ వార్డు మధ్యలో మూడు స్తంభాలకు గాను గత మూడు సంవత్సరాల నుండి సమస్య ఉందని మహేశ్వరం ఏఈ చక్రపాణి దృష్టికి జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేయడం జరిగింది.వెంటనే స్పందించిన ఏ ఈ చక్రపాణి తన సిబ్బందితో... ఒకరోజు ముందు లైన్ మెన్ శ్రీనివాస్ ని మరియు బిల్ కలెక్టర్ వెంకటేష్ ని పంపించి అక్కడ ఉన్న సమస్యను గమనించి వెంటనే జూన్ 19 2025 గురువారం రోజున ఆ యొక్క సమస్యకు విముక్తి కల్పించడం జరిగింది వెంటనే స్పందించి కరెంటు సమస్యను తీర్చినందుకు జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.మరియు బస్తివాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది

# భారత భద్రతా వ్యూహంలో ఎన్ఎస్జీ కీలకం: బండి సంజయ్





**హర్యానా, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేశంలో వామపక్ష తీవ్రవాదం 83 శాతం తగ్గిందని, ఇది కేంద్ర ప్రభుత్వ రణనీతి, సుస్థిర పాలన ఫలితమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. హర్యానాలోని మానేసర్‌లో నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్జీ) క్యాంపస్‌ను సందర్శించిన ఆయన, 2026 మార్చి నాటికి "నక్సల్స్ రహిత భారత్" లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్రం శతవిధాలా కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్జీ శౌర్యస్థలంలో వీరజవాన్లకు నివాళులర్పించిన మంత్రి, ఎన్ఎస్జీ నివాస సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన స్టేడియం, స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించారు. ఎన్ఎస్జీ కమాండోలు నిర్వహించిన ఆపరేషనల్ డెమోను తిలకించారు. 'ఎన్ఎస్జీ పేరు వినగానే బ్లాక్ క్యాట్ కమాండోల ధైర్యసాహసాలు గుర్తొస్తాయి. ఉగ్రవాదంపై ఖచ్చితమైన దాడులు, హైజాక్ వ్యతిరేక ఆపరేషన్లు, బాంబ్ నిర్వీర్యం, విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో ఎన్ఎస్జీ పాత్ర అమూల్యం," అని మంత్రి ప్రశంసించారు. ఉగ్రవాదంపై భారత్ గట్టి పోరాటం చేస్తోందని, పాకిస్తాన్ ప్రేరేపిత దాడులకు ధీటైన ప్రతిస్పందన ఇస్తోందని తెలిపారు. "ఆపరేషన్ సింధూర్" వంటి విజయవంతమైన చర్యలు దేశ భద్రతపై కేంద్రం తీసుకుంటున్న కట్టుదిట్టమైన వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్ యుద్ధాలు సైబర్ స్పేస్‌లోనూ, సమాచార రంగంలోనూ జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ఎన్ఎస్జీ పాత్ర మరింత కీలకమవుతుందని అన్నారు. కృత్రిమ మేధస్సు, డ్రోన్ టెక్నాలజీ, ఆధునిక ఆయుధాలతో ఎన్ఎస్జీని మరింత శక్తివంతం చేస్తున్నామని తెలిపారు. 'వికసిత భారత్ కేవలం రాజకీయ నినాదం కాదు. ఇది 140 కోట్ల భారతీయుల కల. 2047 నాటికి భారత్ విశ్వగురువిగా నిలవాలన్నదే మోదీ ప్రభుత్వ లక్ష్యం," అని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్జీ డైరెక్టర్ జనరల్ బి. శ్రీనివాసన్, ఐజీలు దీపక్ కుమార్ కేడియా, మేజర్ జనరల్ ప్రవీణ్ చాబ్రా, మేజర్ జనరల్ వికాస్ చౌదరి, ప్రిన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# దేశ ప్రజల సంక్షేమం కోసం భారత్ జోడో యాత్ర

-ఎమ్మెల్యే - కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్,జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** : భావి భారత దేశ ప్రధానమంత్రి, భారత దేశ ప్రజల ప్రశ్నించే గొంతుక ఏఐసీసీ నేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కడ్తాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలను ఏకం చేయడం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జై గణేశ్ భక్తి సమితి కరీంనగర్ ఇంచార్జిగా రజనీకాంత్ నియామకం


పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడిని పూజించండి: రజనీకాంత్ పిలుపు



**హుస్నాబాద్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన కానవేని రజనీకాంత్‌ను జై గణేశ్ భక్తి సమితి తెలంగాణ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జిగా నియమించారు. ఈ సందర్భంగా జేబీఎస్‌టీ వ్యవస్థాపకులు జైన్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి సి. జగదీష్, రాష్ట్ర వైస్ చైర్మన్ తల్లారి నవీన్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి దేవి మహేష్ చారి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లయన్ విజయ రంగారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రావణ్ కుమార్ లు రజనీకాంత్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ, "తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి వినాయకుడిని పూజించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకాన్ని తగ్గించాలి" అని పిలుపునిచ్చారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన జేబీఎస్‌టీ రాష్ట్ర టీమ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శాసనసభాపతిని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

-శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**హైదరాబాద్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ను ఆయన అధికార నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మంత్రి లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా సంక్షేమ రంగాల్లో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇద్దరు నేతలు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం,జూన్ 19 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** అబ్దుల్లాపూర్ మెట్ లో కాంగ్రేస్ పార్టీ అగ్రనేత..లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు.దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని, ప్రతిపక్ష నాయకుడుగా, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన ఉన్నారని తెలిపారు. ఇబ్రహింపట్నం నియోజకవర్గ ప్రజల పక్షాన వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ శ్రీ భాస్కర చారి తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్

గాంధీభవన్‌లో ఘనంగా వేడుకలు



**హైదరాబాద్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తూ నేతలు జన్మదినాన్ని ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దిశలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

# బైకు అదుపుతప్పి గోపి నాయక్‌కు తీవ్ర గాయాలు

--మాడుగుల సమీపంలో కల్వర్టు వద్ద ప్రమాదం
-- హైదరాబాదుకు తరలింపు





**మాడుగుల, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కలకొండ నుండి మాడుగుల వైపు బైకు పై వస్తున్న గోపి నాయక్ (తండా వాసి) బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మాడుగుల సమీపంలోని గజ్జలబండ తాళ్ల వద్ద ఉన్న కల్వర్టు వద్ద లోతైన గోతులు ఉండటంతో బైకు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో గోపి నాయక్ తలకు, ముఖానికి తీవ్రమైన గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఆ మార్గంలో కస్టడియలుగా గమనించిన పోలీసులు వెంటనే స్పందించి గాయపడిన గోపిని 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మాల్ హాస్పిటల్ ద్వారా హైదరాబాదుకు రిఫర్ చేశారు. రోడ్లపై గోతుల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు తక్షణం జోక్యం చేసుకుని రహదారి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా రవాణా రహదారులు అధ్వాన్నంగా మారుతుండటంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


# యువత అన్ని రంగాల్లో రాణించాలి

-రమావత్ హిమావంత్



**కొండమల్లేపల్లి, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యువత క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రమావత్ హిమావంత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కొండమల్లేపల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హిమావంత్ మాట్లాడుతూ, "క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయి. యువత క్రీడలతో పాటు విద్య, సేవా రంగాల్లోనూ ముందుండాలి" అని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# జల్‌పల్లిలో వివాహిత, ఇద్దరు పిల్లలు అదృశ్యం



**బాలాపూర్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి ఎన్‌క్లేవ్‌లో ఓ కుటుంబ కలహం తీవ్ర మలుపు తిరిగింది. స్థానిక డ్రైవర్ జాతవత్ వెంకటేష్ (32) తన భార్య, ఇద్దరు పిల్లలు అదృశ్యమయ్యారని బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం, వెంకటేష్ తన కుటుంబంతో కలిసి గత ఆరు సంవత్సరాలుగా జల్‌పల్లిలో నివసిస్తున్నాడు. జూన్ 17వ తేదీ సాయంత్రం భార్యతో వైవాహిక వివాదం తలెత్తగా, గొడవలో ఆమెపై చేయి చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం పనికి వెళ్లిన ఆయన, ఈ రోజు ఉదయం ఇంటికి వచ్చేసరికి భార్య పిల్లలతో కలిసి ఇంటి నుండి వెళ్లిపోయినట్లు గమనించాడని తెలిపారు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదృశ్యమైన వారి వివరాలను పోలీసులు నమోదు చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**మిర్యాలగూడ, జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, యువ నాయకుడు రాహుల్ గాంధీ 55వ జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ గురుకుల పాఠశాల, గర్ల్స్ హై స్కూల్, బక్కెల్వాడ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ హాజరై విద్యార్థులకు స్వయంగా నోట్‌బుక్స్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం గర్వకారణం. విద్యార్థులకు ప్రోత్సాహకంగా నోట్‌బుక్స్ అందించడం ఎంతో సార్థకం" అని పేర్కొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల తరపున రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు లేదు - మాకు ఊపిరి కావాలి








## డంప్‌యార్డ్ తరలింపుకు ఆల్కపూరి మహిళల వినూత్న నిరసన

**కరీంనగర్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ నగర శివారులోని డంప్‌యార్డ్ వల్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆల్కపూరి కాలనీ వాసులు వినూత్నంగా నిరసన తెలిపారు. కాలనీలోని మహిళలు "ఓటు లేదు -మాకు ఊపిరి కావాలి" అనే నినాదంతో రాబోయే ఎన్నికల్లో ఓటు వేయబోమని స్పష్టం చేశారు. పొగ, దుర్వాసన, దుషిత వాతావరణం కారణంగా శ్వాసకోశ వ్యాధులు



పెరుగుతున్నాయని, ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా అధికారుల నుంచి, ప్రజాప్రతినిధుల నుంచి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డంప్‌యార్డ్ తరలింపు హామీ వచ్చే వరకు తమ ఓటు హక్కును వినియోగించబోమని తేల్చిచెప్పారు. ఈ నిరసనలో భాగంగా ఆల్కపూరి కాలనీలోని ప్రతి ఇంటి గోడపై పోస్టర్లు అంటించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. "ఓటు లేదు - మాకు ఊపిరి కావాలి" అనే నినాదంతో ఇంటింటికీ సందేశం పంపించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి ఫణిత, సరళ, భాగ్యలక్ష్మి, శోభ, శ్యామల, సుమతి, అన్నపూర్ణ, శ్రీలత, పద్మ, లావణ్య తదితర కిట్టి మహిళలు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహింపట్నం,జూన్ 19( నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం గ్రామం కమాన్ నుండి కొత్తగూడెం చౌరస్తా వరకు సుమారు 2.20 రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు . ఈసంద్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వస్తున్నాయా అడిగిన ఎమ్మెల్యే కు మహిళలు బియ్యం వస్తున్నాయి.చాలా బాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం బాటసింగారం ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న శ్రీ వాసవి సాయి శ్రీనివాస దేవాలయం 3 వ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు , గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ శ్రీ భాస్కర చారి , ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర జిల్లా మండల నాయకులు తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ పెళ్లిరోజు వేడుకలు



**షాద్ నగర్, జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగా రెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ ,మరియు బాలాపూర్ మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం నాయకులు మూర్తి, చేవెళ్ల ఆర్యవైశ్య నాయకులు మధుసూదన్ ,కుంచం నవీన్, తాడిశెట్టి విజయ్, మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు నీల రవీందర్, ఫరూక్ నగర్ మండల మాజీ అధ్యక్షులు హనుమారి మురళి, గజవాడ యశ్వంత్ రాజ్, బండారు శంకర్, ఉప్పల వెంకటేశం, గడ్డం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా.. నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ




**మహేశ్వరం,జూన్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** లోకసభ ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో సుభాన్ పూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కేక్ కట్ చేసి విద్యార్థులకు నోటుబుక్కులు,పెన్నులు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్,కాంగ్రెస్ నాయకులు బొల్లు కుమార్,తిరుపతి రెడ్డి,రావుఫ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల రమేష్,ఏర్పుల శ్రీశైలం,నర్రా శేఖర్,నాగేందర్ నాయక్,రవి నాయక్ భాస్కర్ నాయక్,రవీందర్ నాయక్,రాజు నాయక్,గుత్తి శ్రీను మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదే: కెఎల్ఆర్

తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో వేడుకలు



**మహేశ్వరం,జూన్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో..దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ఇందిరమ్మ, రాజీవ్ గాంధీల వారసుడు, భావిభారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేఎల్ఆర్ సూచన మేరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో రక్తదానం చేశారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి... కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. రాష్ట్రంలోనే కాదు... దేశంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని కిచ్చెన్న అన్నారు.బీజేపీ హయాంలో కేవలం కార్పొరేట్ వ్యవస్థలే బాగుపడుతున్నాయని... బీదవాళ్లకు ఎలాంటి సహాయం, అభివృద్ధి ఫలాలు అందటం లేదని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసి దేశానికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని కేఎల్ఆర్ అన్నారు.

# రైతు ప్రభుత్వంలో అన్నదాతలకు అన్యాయం జరగదు

-మహేశ్వరం మండంలో ప్రతీ రైతుకు భరోసా ఇచ్చేలా కృషి
-విపక్షాల రాజకీయ రాద్దాంతాన్ని కర్షకులు నమ్మొద్దు: కెఎల్ఆర్
-వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లిన లక్ష్మారెడ్డి.



**మహేశ్వరం,జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వ్యవసాయం చేసే ప్రతీ అన్నదాతకు రైతుభరోసా అందేలా కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కందుకూరు, మహేశ్వరం మండలాలను అర్బన్ ప్రాంతాలుగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి ప్రతీ రైతుకు భరోసా డబ్బులు అందేలా చూస్తానని లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు కిచ్చెన్న దృష్టికి తీసుకురావటంతో... వెంటనే సంబంధిత వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు కేఎల్ఆర్.అర్బన్ ప్రాంతంలో భూములున్న రైతులందరికీ ఇవ్వాలని కోరుతానని కిచ్చెన్న చెప్పారు.మహేశ్వరం మండలంలో 12వేల 978 ఎకరాలు, కందుకూర్ లో కొంత భూమి, బాలాపూర్ మండలంలో 3వేల ఎకరాలను అర్బన్ ప్రాంతంగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు. అర్బన్ ప్రాంతంలో సైతం సీజన్ బట్టి పంటలు, మామిడి, జామ, కూరగాయలు, పండ్ల తోటల రైతులకు ఇబ్బందులు లేకుండా తప్పకుండా రైతు భరోసా, బీమా, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ అన్నదాతలకు భరోసా ఇచ్చారు. రైతు ప్రభుత్వంలో ఏ ఒక్క కర్షకుడికి అన్యాయం జరగదన్నారు. విపక్షాల రాజకీయ రాద్దాంతాన్ని ఎవరూ పట్టించుకోవద్దని కిచ్చెన్న తెలిపారు.

## క్యాబా కాలనీవాసులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ జూన్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మునిసిపాలిటీ పరిధిలోని క్యాబా కాలనీలో ఎన్నేళ్లుగా నివసిస్తూ తాము నిర్మించుకున్న ఇళ్లపై భయాందోళనలో ఉన్న నివాసితులకు లిబిమాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బిలి అండగా నిలిచారు. ఇటీవల హైడ్రా అధికారులు కొందరు కాలనీవాసులకు ఇచ్చిన నోటీసులపై స్పందించిన ఆమె, స్వయంగా క్యాబా కాలనికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల ఆందోళనను సమీక్షించిన ఎమ్మెల్యే "ఇవాళ కష్టపడి ఒక్కొక్క రూపాయి కూడబెట్టి నిర్మించుకున్న ఇళ్లు వీరికి జీవనాధారంగా మారాయి. వీళ్లు అక్రమంగా భూమిని ఆక్రమించినవారు కారు. రెక్కాడితే డొక్కాడే జీవితం గడిపే సామాన్య ప్రజల ఇళు కూల్చేయడం అన్యాయం. ఈ చర్యలు మానుకోవాలి" అని హైడ్రా చర్యలను ఖండించారు. తదనంతరం ఎమ్మార్వోతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ఆమె, కాలనీవాసులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రజలు గుండె నొప్పితో నివసించకుండా భరోసాతో ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపై స్థానికుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం జల్పల్లి మునిసిపాలిటీ 28వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను కూడా ఆమె పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగారెడ్డి మృతదేహానికి ఘన నివాళి

ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసిన నేతకు ఎమ్మెల్యే వంశీకృష్ణ, కెవిఎన్ రెడ్డి శ్రద్ధాంజలి





**వంగూర్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూర్ మండల పరిధిలోని మిట్టి సదగోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సింగిల్ విండో డైరెక్టర్, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి గురువారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ వార్త స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పాండురంగారెడ్డి మృతదేహానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కెవిఎన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాండురంగారెడ్డి ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసిన నాయకుడని, ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశనేని పండిత్ రావు, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పాండురంగారెడ్డి మృతి కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని కలిగించిందని, ఆయన స్థానాన్ని భర్తీ చేయడం కష్టమని నాయకులు పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో ఆయన సాగించిన సేవలు పార్టీకి మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి, ఠాగూర్ బాలాజీ సింగ్



**వెల్దండ, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, లోక్‌సభ సభ్యుడు రాహుల్ గాంధీ 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై, రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. వేడుకల్లో వెల్దండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, యాట నరసింహ, పర్వత రెడ్డి, కొయ్యల పుల్లయ్య, మట్ట భరత్, శీను తదితరులు పాల్గొన్నారు.

## శిరసనగండ్ల దేవస్థాన భూమిలో అక్రమ కట్టడాల తొలగింపు

హైకోర్టు ఆదేశాల మేరకు చర్యలు - 34 ఇండ్ల కూల్చివేత



**చారకొండ, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చారకొండ మండల పరిధిలోని శిరసనగండ్ల గ్రామంలోని ప్రసిద్ధ దేవస్థాన భూమిలో అక్రమంగా నిర్మించిన ఇండ్లపై దేవాదాయ శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. గురువారం రోజు పోలీసులు, రెవెన్యూ శాఖ సాయంతో మొత్తం 34 ఇండ్లు, అనేక తాత్కాలిక నిర్మాణాలను తొలగించారు. అయోధ్య నగర్ పేరిట దేవాదాయ శాఖకు చెందిన సుమారు 1000 ఎకరాల భూమిలో 200 ఎకరాలకు పైగా ఆక్రమణ జరిగినట్టు గుర్తించడంతో, సంబంధిత అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఇచ్చిన స్పష్టమైన ఆదేశాల మేరకు శిరసనగండ్ల వద్ద ఉన్న ఏకశిలా గుట్టను కబ్జా చేసి నిర్మించిన కట్టడాలను అధికారులు తొలగించారు. కూల్చివేతకు ముందస్తు నోటీసులు ఇచ్చినా, కొందరు నివాసితులు నిరసనకు దిగారు. అయినప్పటికీ, పోలీసులు శాంతి భద్రతలు కాపాడుతూ కూల్చివేత కార్యక్రమాన్ని కొనసాగించారు. దేవాదాయ శాఖ భూముల్లో అక్రమ నిర్మాణాలు ఊహించదగ్గవని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు మరింత కఠినంగా ఉంటాయని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఆర్టీసీ బస్సు నడిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

గ్రామీణ రవాణా అభివృద్ధికి సంకేతంగా కొత్త బస్సు ప్రారంభం






**కల్వకుర్తి, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సేవలను గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కల్వకుర్తి నుండి గట్టుప్పలపల్లి, రాంపూర్ మీదుగా తలకొండపల్లి వరకు నడిచే ఈ బస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన స్వయంగా బస్టాండ్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు బస్సు నడిపి స్థానికుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి గ్రామీణ ప్రాంతానికి రవాణా సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పల్లెకు బస్సు నడిస్తేనే అభివృద్ధి బాటలో ప్రజలు ముందుకు సాగగలరు" అని పేర్కొన్నారు. మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, యాట నరసింహ, డోకూరి ప్రభాకర్ రెడ్డి, రేణు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హరి మోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

-రక్తదానం చేసేందుకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు




**మహేశ్వరం,జూన్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ కొత్తపేట చౌరస్తాలోని ఎన్ఎస్యుఐ నాయకులు రంజిత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత శ్రీరాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు లిదేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేడు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గానికి నామినేషన్లు...

**హైదరాబాద్, జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈనెల 29న ఎన్నికలు జరగనున్న మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గానికి శుక్రవారం (20.06.2025) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సికింద్రాబాద్ లోని పారడైజ్ సర్కిల్ వద్ద గల ఐశ్వర్య బిల్డింగ్ లోని రెండవ అంతస్తు 201 రూమ్ లో నామినేషన్ల ప్రక్రియ కార్యక్రమం ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల అధికారులుగా సిబిఐ విశ్రాంత జాయింట్ కలెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ, విశ్రాంత జాయింట్ కలెక్టర్ ఎర్ర నాగేంద్రబాబు, ఆదాయ పన్ను శాఖ విశ్రాంత చీఫ్ కమిషనర్ రంగశెట్టి మంగబాబు వ్యవహరించనున్నారు. ఈనెల 29న నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు. నామినేషన్ దాఖలు చేయనున్న అభ్యర్థులు ఏ పార్టీలకు చెందినవారు అయి ఉండకూడదని ఇతర సంఘాలలో పదవులు ఉండకూడదని, జిల్లా అధ్యక్షుని సంతకంతో కూడిన ధ్రువపత్రాన్ని జతపరచవలసి ఉంటుందని వారు తెలిపారు.

## సుడా నిధులతో గ్రామాల్లో వెలుగులు

గుండ్లపల్లి క్రాస్ రోడ్డులో వీధిదీపాల ప్రారంభం





**గన్నేరువరం, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానకొండూరు నియోజకవర్గంలోని గుండ్లపల్లి క్రాస్ రోడ్డులో సుడా నిధులతో రూ. 35 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వీధిదీపాలను బుధవారం సాయంత్రం మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సుడా పరిధిలోని గ్రామాలకు అభివృద్ధి పరంగా మహర్దశ పట్టనుంది. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఊపొస్తున్న సుడా చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, "పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలోని గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాం. ఇకపై మరిన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి తోడ్పడతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, బేతి రాజేందర్ రెడ్డి, వంగల సత్తిరెడ్డి, ముల్కల మల్లేశం, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికల బరిలో కంటోన్మెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆకుల సత్యనారాయణ...

-నేడు నామినేషన్ దాఖలు!...



**కంటోన్మెంట్, జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** యువకుడు, ఉత్సాహవంతుడు, విజ్ఞానవంతుడు, పరోపకారం మీద మిదం జగత్ అనే సిద్ధాంతాన్ని నమ్మిన విజ్ఞానవంతుడు, ప్రజా సమస్యలపై అనునిత్యం పనిచేసి, యాదగిరిగుట్ట మున్నూరు కాపు భవనానికి మూలస్తంభంగా నిలబడి, గోమాత సంరక్షణ కోసం అనునిత్యం కృషి చేసే, అన్నా అంటే నేనున్నాననే ఆపద్బాంధవుడు, నిస్వార్థపరుడు, నిజాయితీపరుడు, ఉన్నత విద్యావంతుడు, కుల పెద్దలు, అపెక్స్ కమిటీ కన్వీనర్, మాక్స్ సంస్థ సీఈవో, మానవ హక్కుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు అనుంగు శిష్యులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలేసి కుల సంఘ అభివృద్ధి కోసం కంకణం కట్టుకొని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో అధ్యక్షులుగా దిగాలని కంటోన్మెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆకుల సత్యనారాయణ నామినేషన్ ను దాఖలు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఆకుల సత్యనారాయణ నిర్ణయానికి తెలంగాణ రాష్ట్రంలోని పలువురు కోఆర్డినేటర్లు జిల్లా కన్వీనర్ల నుంచి ఊహించని స్పందన లభించింది. ఆయనకు మద్దతుగా సోషల్ మీడియాలో, వాట్సఅప్ గ్రూపులలో మద్దతు తెలుపుతూ సందేశాలు పంపుతూ, వాయిస్ మెసేజ్ లు పెడుతున్నారు. ప్రముఖ సంఘ సేవకులు ఆకుల సత్యనారాయణ తప్పనిసరిగా పోటీలో ఉండాలని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్న ఆయనకే మద్దతు ఇవ్వాలని ఈ మేరకు కుల పెద్దలు కూడా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ ఎన్నికల నిర్వహణకు I తీసుకున్న నిర్ణయం అందరికీ ఆమోద్య ఆమోదయోగ్యంగా ఉంటుందని, ఆయన నిర్ణయానికి ఇప్పటికే పలు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు తెలుపుతున్న మద్దతును బట్టి అర్థమవుతుంది. ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించి యావత్ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటనలు చేసి, ఇతర కులాలకు దీటుగా మున్నూరు కాపు కుల బంధువులను ఏకతాటిపై నిలిపి, ముందుకు నడవాలని, రాష్ట్రంలో మున్నూరు కాపుల పూర్వ వైభవాన్ని తీసుకురావాలని, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, మున్సిపల్, కార్పొరేషన్, మండల, కన్వీనర్లు ఆకాంక్షిస్తున్నారు.

## ప్రియుడితో హోటల్‌లో భార్య శృంగారం

భర్త రావడంతో గది నుంచి దూకి పారిపోయిన భార్య



**లక్నో,-జూన్ 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):** హోటల్ రూమ్‌లో ప్రియుడితో ఉండగా భర్త రావడంతో భార్య భవనం పైనుంచి కిందికి దూకి పారిపోయింది. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బాగ్‌పత్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బడౌత్ పట్టణంలో శోభిత్ అనే వ్యక్తి తన ప్రియురాలుతో కలిసి హోటల్ రూమ్‌కు వచ్చాడు. అదే సమయంలో హోటల్‌కు భర్త రావడంతో భార్య గమనించింది. హోటల్ భవన పైనుంచి దూకి పారిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భార్య, ఆమె ప్రియుడితో తనకు ప్రాణహాని ఉందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో భర్త ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని భార్యకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఈ దంపతులకు 2019లో వివాహం జరగగా ఒక కుమారుడు ఉన్నాడు.

# పాఠశాల పారిశుధ్యంపై అవగాహన తరగతులు హర్షణీయం





-కార్మికుల శ్రమకు గౌరవం కల్పించాలి

- ముత్యాల రవీందర్

**ముషీరాబాద్, జూన్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పారిశుధ్య కార్మికుల కోసం నిర్వహించిన అవగాహన తరగతులు అభినందనీయమని టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ పేర్కొన్నారు. ముషీరాబాద్ మండలంలోని జామై ఉస్మానియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఈ తరగతులు నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా ముత్యాల రవీందర్ మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో పారిశుధ్య నిర్వహణ అరకొర నిధులతో కష్టతరంగా మారిందని, కార్మికులకు గౌరవప్రదమైన జీతభత్యాలు చెల్లించకుండా వారి శ్రమను ఆశించడం అన్యాయమని అన్నారు. గత కొన్ని నెలలుగా చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల పాఠశాల నిర్వహణలో లోపాలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**అనంతరం ఆయన పలు కీలక డిమాండ్లు ప్రభుత్వానికి విన్నవించారు:**

ప్రతి పాఠశాలలో పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ పద్ధతిలో నియమించాలి

-గౌరవప్రదమైన జీతభత్యాలు సకాలంలో చెల్లించాలి

- ప్రతి పాఠశాలకు ఒక స్వీపర్, ఒక ఆఫీసు సబార్డినేట్, ఒక క్లర్క్ నియమించాలి

-పారిశుధ్య నిర్వహణకు అవసరమైన టూల్స్, క్లీనింగ్ పదార్థాలు, హ్యాండ్వాష్ ద్రావణాలు ప్రభుత్వమే కిట్ రూపంలో సరఫరా చేయాలి

-బాలికల కోసం శానిటరీ నాప్కిన్స్ పంపిణీ, వాటి డిస్పోజల్‌కు ఇన్సినిరేటర్ యంత్రాలు అందుబాటులో ఉంచాలి ఈ కార్యక్రమాన్ని మండల ఉప విద్యాధికారి శ్రవణ్ కుమార్ ప్రారంభించగా, మండల విద్యా పర్యవేక్షక అధికారి జయలక్ష్మి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు పాల్గొన్నారు.






## రామభక్తి... భూమి రక్షణకి రూపం!

-ఫలించిన సిర్సనగండ్ల రామదండు ఉద్యమం

-అన్యాక్రాంతమైన ఆలయ భూమి స్వాధీనం

ప్రజాస్వామ్యంలో కొన్నిసార్లు గొంతు ఎత్తితే కాకుండా గొంతు నెమ్మదిగా, కానీ నిలకడగా వినిపించుకుంటే గమ్యం చేరవచ్చు. నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని సిర్సనగండ్ల శ్రీరామాలయం భూమి పరిరక్షణ కోసం 14 సంవత్సరాలుగా సాగిన రామదండు ఉద్యమం, ఆ స్థిరతకు సజీవ ఉదాహరణ.

భక్తి మాత్రమే ఆధారం... భూమి రక్షణే లక్ష్యం!

సహజసిద్ధమైన అడవి ముసుగులో ఉన్న దేవస్థాన భూములపై ఆక్రమణల కలనిద్రను చెదిపేందుకు, ఒక వందనీయమైన ఆలయాన్ని అభివృద్ధిపరచాలనే లక్ష్యంతో, రాజకీయ ప్రేరణ లేకుండా%ూ% స్వార్థపరమైన ప్రయోజనం వుండకుండా, రామదండు అనే సమూహం ఉద్యమ బాట పట్టింది. ఎవరికీ చెల్లని స్థలాన్ని రక్షించేందుకు, భవిష్యత్తు తరం పూజించాల్సిన స్థలంగా తీర్చిదిద్దేందుకు సాగిన యాత్ర ఇది.

**14 ఏళ్ల అక్షరయాత్రకు కోర్టు పట్టం**

దండు సురేష్, దండు నరేష్, దండు శ్రీనివాస్, సిర్సవాడ శ్రీనివాస్ తదితర రామభక్తులు గత 14 సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాలు, పార్టీలు ఎదుట వినతులు చేస్తూనే ఉన్నారు. కానీ న్యాయం కోర్టు రూపంలో భక్తుల వైపు నిలవడం ఒక విశిష్టమైన విజయమే. అక్రమ నిర్మాణాల తొలగింపుపై అధికార యంత్రాంగం చర్యలు ప్రారంభించడంతో, న్యాయ బలం, భక్తి బలం కలిసినప్పుడు ఎంతటి మార్పునీ తీసుకొస్తాయో ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది.

**ప్రస్తుత ప్రభుత్వ స్పందన -భక్తులకు ఆశాజనకం**



గత పాలనలో ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోని స్థితి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని చర్యలకు దింపడం హర్షించదగ్గ పరిణామం. ఇది పాలకుల ధర్మానికి, ప్రజల ఆకాంక్షల పట్ల గౌరవానికి నిదర్శనం. దీన్ని ఒక్క చర్యగా కాకుండా శ్రద్ధా రూపంగా చూస్తే మరిన్ని మంచి పరిణామాలకు నాంది పలుకుతుంది.

**ఒక ఆలయం అభివృద్ధి...పదహారు గ్రామాల పునరుజ్జీవనానికి ఆధారం**

రామదండుతో సంబంధం ఉన్న భక్తులు చెప్పినదాని ప్రకారం, ఈ ఆలయం అభివృద్ధి చెందితే చుట్టుపక్కల 16 పల్లెలు, తాండాలు రవాణా, వాణిజ్య, పర్యాటక రంగాల్లో పునరుత్తేజాన్ని పొందతాయి. ఒక ఆలయం కేంద్రంగా గ్రామీణాభివృద్ధి నడవటం అబద్ధం కాదు. గతంలో యాదాద్రిలో జరిగింది. ఇప్పుడు సిర్సనగండ్లలో జరుగుతుందా? అన్నది పాలకుల చాతుర్యంపై ఆధారపడి ఉంటుంది.

**-పరిరక్షణ చర్యలకే కాదు- పునర్నిర్మాణానికీ ప్రాధాన్యం ఇవ్వాలి**

భూమిని కాపాడడమే కాదు, ఆలయాన్ని పునర్నిర్మించి, అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. దానికి ప్రత్యేక నిధుల కేటాయింపు, శిలాఫలక ఆవిష్కరణ, ప్రాంతీయ పర్యాటన ప్రణాళికలో చేర్చడం వంటి చర్యలు అనివార్యమవుతాయి. ప్రభుత్వం ఇది ఒక రామాలయం అని కాకుండా, రామభక్తుల ఆశల ఆలయం అని గుర్తించి ముందడుగు వేయాలి.

**- ఒక ఉద్యమం భవిష్యత్తును ఎలా మార్చొచ్చో పాఠం**

ఈ ఉద్యమం గెలిచినప్పుడు అది ఒక్క భూమి పరిరక్షణ గెలుపు కాదు. అది భక్తి, పట్టుదల, నమ్మకం గెలిచిన రోజు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి గళం వినిపించే శక్తిని ఈ ఉద్యమం మరోసారి గుర్తు చేసింది. దీన్ని చూసి రాష్ట్రంలోని ఇతర ఆలయాల భక్తులు కూడా న్యాయబద్ధంగా, సమర్థవంతంగా పోరాడేందుకు స్ఫూర్తి పొందాలి. సిర్సనగండ్ల రామదండు భక్తులు 14 ఏళ్లుగా కొనసాగించిన ఉద్యమానికి ఇప్పుడు కలిసొచ్చిన కాలం. హైకోర్టు తీర్పు, ప్రభుత్వ స్పందన ఒక వాక్యంగా కలిస్తే ఐ ఈ పుణ్యక్షేత్రం పునర్నిర్మాణం దిశగా ముందడుగు వేయడం ఖాయం. అయితే ఈ ఉత్సాహాన్ని క్షీణింపజేయకుండా, ప్రభుత్వం ఘట్టంఘట్టంగా అభివృద్ధి ప్రణాళికలు తీసుకురావాలి. అప్పుడే ఈ స్థలం పటములో కనిపించే పుణ్యభూమిగా మారుతుంది.

వ్యాసకర్త
నరేష్ దండు

చైర్మన్
పర్యావరణ పరిరక్షణ సమితి

